




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
మే 2, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన మేడే గిఫ్ట్ ఇదే: కేటీఆర్



- ఎన్నికలు పూర్తికాగానే పెట్రోల్, గ్యాస్ సిలిండర్ ధరలు పెంచడం అలవాటుగా మారిందని విమర్శ
- రూపాయి పాతాళానికి పడిపోతుంటే, సిలిండర్ ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయన్న కేటీఆర్
- కార్మికుల సంక్షేమం రేవంత్ రెడ్డికి పట్టడం లేదన్న కేటీఆర్
- రాహుల్ గాంధీ ఆటో ఎక్కితే, ఆ డ్రైవర్ తన 2 ఆటోలు అమ్ముకున్నాడని వ్యాఖ్య



## మహబూబ్ నగర్ జిల్లాలో దారుణం... నవజాతశిశువును పీక్కుతిన్న వీధికుక్కలు

జిల్లాలోని జడ్చర్ల పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీ సమీపంలో విషాదకర సంఘటన




## పెండింగ్ చలాన్ల పేరుతో మళ్లీ బండి జప్తు హోం సెక్రటరీ, డీజీపీలకు హైకోర్టు నోటీసులు

- వాహనాలు సీజ్ చేయవద్దంటూ గతంలోనే హైకోర్టు ఆదేశాలు
- హైకోర్టు ఆదేశాలను పాటించకుండా వాహనాలు సీజ్
- హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసిన బాధితుడు



# సబ్‌స్టేషన్ల వద్దే సౌర విద్యుత్ కేంద్రాలు

- ప్రతి ఉమ్మడి జిల్లాలో రెండు చొప్పున పైలట్ ప్రాజెక్టులకు సీఎం గ్రీన్‌సిగ్నల్
- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణానికి ఆదేశాలు
- డేటా సెంటర్లు, హైస్పీడ్ కారిడార్లకు నిరంతర విద్యుత్ సరఫరాపై దృష్టి
- గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు అనుమతులు వేగవంతం చేయాలని సూచన
- రైతు డిస్కంపై ఉద్యోగుల్లోని అపోహలు తొలగించాలని దిశానిర్దేశం

హైదరాబాద్, మే 2: రాష్ట్రంలో విద్యుత్ మౌలిక వసతులను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విస్తరించాలంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సబ్‌స్టేషన్ల పక్కనే సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసే విధానాన్ని అమలు చేయాలని సూచించారు. పైలట్ ప్రాజెక్టు కింద భూమి అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో ప్రతి ఉమ్మడి జిల్లాలో రెండు చొప్పున సోలార్ ప్లాంట్లు నెలకొల్పాలని నిర్ణయించారు. శుక్రవారం రాత్రి ఎంసీహెచ్‌ఆర్డీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి విద్యుత్ శాఖపై నిర్వహించిన సమీక్షలో సీఎం ఈ మేరకు అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో వేగంగా పెరుగుతున్న పారిశ్రామిక అవసరాలు, డేటా సెంటర్లు, హైస్పీడ్ రైల్ కారిడార్లు, ట్రిపుల్ ఆర్ వంటి భారీ అభివృద్ధి ప్రాజెక్టులను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ డిమాండ్‌కు ముందుగానే సిద్ధం కావాలని పేర్కొన్నారు. అందుకు తగిన విధంగా కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణాన్ని తక్షణమే

(మిగతా 2వ పేజీలో)

# సమాజానికి తిరిగి ఇవ్వాలనే లక్ష్యంతో జాస్తి వెంకట్ ముందుకు రావడం ప్రశంసనీయం: సీఎం చంద్రబాబు

- గుడ్లవల్లేరులో ఎల్వీ ప్రసాద్ ఐ కేర్ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని వెల్లడి
- ఈ ఏడాది 4 లక్షల కంటి శుక్లాల ఆపరేషన్లే లక్ష్యమని ప్రకటన
- ఐ కేర్ సెంటర్ ఏర్పాటుకు సహకరించిన దాత వెంకట్ జాస్తికి అభినందనలు
- సంజీవని ప్రాజెక్టుతో డిజిటల్ హెల్త్ రికార్డుల నిర్వహణ అని వెల్లడి



ప్రజలకు సంక్షేమం, అభివృద్ధితో పాటు వారి ఆరోగ్యానికి కూడా తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులో శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్వీ ప్రసాద్ ఐ కేర్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ జీఎన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. కంటి ఆసుపత్రి ఏర్పాటుకు ఆర్థిక సహకారం అందించిన సువెన్ లైఫ్ సైన్సెస్ చైర్మన్ వెంకట్ జాస్తిని ప్రత్యేకంగా అభినందించారు. సమాజానికి తిరిగి ఇవ్వాలనే గొప్ప లక్ష్యంతో జాస్తి ముందుకు రావడం ప్రశంసనీయమని, ఆయన సహకారంతో ఈ ప్రాంతంలోని పేదలకు సైతం ఉత్తమ నేత్ర వైద్యం అందుబాటులోకి వస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. ఏడాదికి 50 వేల మందికి పైగా ఔట్ పేషెంట్లకు సేవలు అందించే సామర్థ్యంతో, ఏటా 5 వేల వరకు శస్త్రచికిత్సలు చేసేలా ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దడం సంతోషకరమని అన్నారు. ఏపీ, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో లాభాపేక్ష లేకుండా ఎల్వీ ప్రసాద్ సంస్థ అందిస్తున్న సేవలను సీఎం కొనియాడారు. తమ ప్రభుత్వం ఆరోగ్య రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతను వివరిస్తూ, గత బడ్జెట్ కంటే ఈసారి ఏకంగా రూ.19,305 కోట్లు కేటాయించామని గుర్తుచేశారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల కంటి శుక్లాల ఆపరేషన్లు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. పాఠశాల విద్యార్థులకూ కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని, 'సంజీవని' ప్రాజెక్టు ద్వారా ప్రజలందరికీ డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందించి, మెరుగైన వైద్యం అందించడమే తమ లక్ష్యమని చంద్రబాబు వివరించారు. ప్రారంభోత్సవం అనంతరం, ముఖ్యమంత్రి ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. అక్కడి ఆధునిక యంత్రంతో వైద్యులు ఆయనకు కంటి పరీక్ష నిర్వహించారు. అనంతరం కేంద్రం వైద్యులు, సిబ్బందితో పాటు దాత వెంకట్ జాస్తి కుటుంబ సభ్యులతో కలిసి గ్రూప్ ఫొటో దిగి అందరినీ ఆప్యాయంగా పలకరించారు.

## జూన్ 2లోపు జర్నలిస్టుల ఇళ్ల సమస్యకు పరిష్కారం

- హౌసింగ్ సొసైటీలతో మంత్రి పొంగులేటి సమీక్ష
- జర్నలిస్టులంతా ఏకవేదికపైకి రావాలని సూచన
- ఫ్యూచర్ సిటీలోనూ స్థలాల కేటాయింపుపై సంకేతాలు



హైదరాబాద్: రాష్ట్రంలోని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యకు జూన్ 2 నాటికి స్పష్టమైన పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఎలాంటి న్యాయపరమైన వివాదాలు లేకుండా స్థలాలు అందించే దిశగా కసరత్తు జరుగుతోందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం సచివాలయంలో జవహర్‌లాల్ నెహ్రూ, జర్నలిస్ట్స్, డెక్కన్, తెలంగాణ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీల ప్రతినిధులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీల అమలులో భాగంగా అన్ని వర్గాల అభిప్రాయాలు సేకరించి వచ్చే నెల 2 నాటికి ఒక నిర్ణయానికి వస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న జర్నలిస్టు హౌసింగ్ సొసైటీల ఏర్పాటు, సభ్యుల సంఖ్య, అర్హతలు తదితర అంశాలపై మంత్రి వివరాలు అడిగి

(మిగతా 2వ పేజీలో)




## సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై ఉక్కుపాదం

- మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం: డీజీపీ సీవీ ఆనంద్
- సాంకేతికత, ఏఐతో నేర నియంత్రణను మరింత బలోపేతం చేస్తామన్న కొత్త పోలీస్ బాస్
- ఫోన్ ట్యాపింగ్ కేసు తుది దశలో ఉందని వెల్లడి
- సోషల్ మీడియాలో హద్దులు దాటితే చర్యలు తప్పవని హెచ్చరిక
- ట్రాఫిక్, రోడ్డు భద్రత కోసం ప్రత్యేక రాష్ట్ర స్థాయి బ్యూరో ఏర్పాటు
- ఖాళీ పోస్టుల భర్తీ, సీసీ కెమెరాల మరమ్మతులపై ప్రత్యేక దృష్టి

## ఔటర్‌పై మృత్యు వేగం

- యాదాద్రి దర్శనం ముగించుకుని వస్తుండగా ఘోర ప్రమాదం
- నిలిపి ఉంచిన లారీని ఢీకొట్టిన కారు.. ఆరుగురు మృతి
- మృతుల్లో ముగ్గురు చిన్నారులు.. మహిళ పరిస్థితి విషమం
- శంషాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుపై విషాద ఘటన
- సిరిసిల్లకు చెందిన రెండు కుటుంబాల్లో తీరని విషాదం
- ప్రమాదానికి అతివేగమే కారణమా?.. అన్ని కోణాల్లో దర్యాప్తు



# పరిశోధనాత్మక కథనాలు అందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో గణేష్ సాగర్ కృషి - కపిల్ కుమార్ అగర్వాల్



### - పాత్రికేయులు గణేష్ సాగర్ ని సన్మానించిన కృష్ణ గోపాల్ సేవాసమితి

వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ప్రముఖ జర్నలిస్ట్ వార్త మిర్రర్ స్టేట్ బ్యూరో గణేష్ సాగర్ ని ఘనంగా సన్మానించిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ కృష్ణ గోపాల్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్ వారి బృందం కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ మా సంస్థ చేసే అనేక సేవా కార్యక్రమాలను వార్త మిర్రర్ దినపత్రిక ద్వారా ప్రచురించి మా సేవలను ప్రజల ముందుకు తీసుకు వెళ్తూ, మా సంస్థకు అతి సన్నితుడిగా ఉంటూ మా సేవా కార్యక్రమాలకు నిరంతరం సూచనలు చేస్తూ మాకు సపోర్టుగా నిలుస్తున్న మా పాత్రికేయులు గణేష్ సాగర్ అని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవాసమితి అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్, కోశాధికారి ఖుషి అగర్వాల్, సంయుక్త కార్యదర్శి మనోజ్ గుప్తా, సంజయ్ ధనవత్, పాక సతీష్ యాదవ్, ఆకాష్ భావలే తదితరులు పాల్గొన్నారు



# అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కార్మికులను ఘనంగా సన్మానించిన

### - కృష్ణ గోపాల్ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్

వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా వనస్థలిపురం లోని తన కార్యాలయంలో కార్మికులని ఘనంగా సన్మానించిన కృష్ణ గోపాల్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్ వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల కర్షకుల వారి సేవలను గుర్తించి వారి కష్టాన్ని గుర్తుంచుకోవాలని. మే డే సందర్భంగా వారిని సన్మానించడం మన ధర్మం అని తెలిపారు ఈ కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవాసమితి సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో (ఎస్ ఆర్) క్రికెట్ అకాడమీ సమ్మర్ క్యాంపు ప్రారంభం

### - మే 1 నుండి జూన్ 1 వరకు ఆసక్తి ఉన్న క్రీడాకారులకు సువర్ణ అవకాశం





వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీ కంఠమహేశ్వర దేవాలయం వెనకాల ఎస్ ఆర్ క్రికెట్ అకాడమీ సమ్మర్ క్యాంప్ ఈ రోజు ఉదయం ప్రారంభించారు ఈ యొక్క క్యాంపు మే 01 నుండి జూన్ శీ1 తారీకు వరకు కొనసాగుతుందని అన్నారు ఈ అవకాశాన్ని నారాయణపురం మండలంలోని క్రికెట్ పై ఆసక్తి ఉన్నటువంటి క్రీడాకారులు ఎవరైనా ఆటలలో మెలుకులు నేర్చుకోవడానికి ఈ అకాడమీలో చేరవచ్చని నిర్వాహకులు కొత్ర సాయిరాం, కట్ట వెంకటేష్ అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపురం క్రికెట్ ప్రీమియర్ లీగ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల నాగరాజు, ఈ యొక్క అకాడమీకి స్థలాన్ని సహకరించినటువంటి దాత వారి కుమారుడు ఆవుల రాజు, శ్రీ గాయత్రి పాఠశాల గుడిమల్కాపురం ప్రిన్సిపాల్ కడారి ఆనంద్ యాదవ్, డాక్టర్ మారగోని వెంకటేష్ గౌడ్, పల్లె ఆనంద్ గౌడ్, బద్దం సాయి కిరణ్ గౌడ్, రసాల మధు సాగర్ తదితరులు పాల్గొన్నారు

# యాజమాన్య పని ఒత్తిడిని కార్మికుల ఐక్యతతో ఎదిరించాలి- రవీందర్ నాయక్

### - కార్మికుల ఐక్య పోరాటాలతో సమస్యలు పరిష్కరించుకోవాలి- సూరపల్లి సత్యనారాయణ

వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా టీబీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ -2 డిపోలో మే డే కార్యక్రమం భారీ సంఖ్యలో కార్మికుల హాజరై జరుపుకోవడం జరిగినది. ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎన్. గోపాల్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా కార్మిక దినోత్సవ ప్రాధాన్యతను , కార్మిక హక్కులను, అదేవిధంగా బాధ్యతను తెలియజేయడం జరిగినది, కార్మికులందరూ ఐక్యతతో ఉండాలని కోరడం జరిగినది. నాయకుడు రవీందర్ మాట్లాడుతూ యాజమాన్య పని ఒత్తిడిని ఐక్యతతో ఎదిరించాలని కోరినాడు. డిపో కార్యదర్శి యాదగిరి, సీనియర్ నాయకుడు మొహమ్మద్ సాదిక్,కార్మికులను ఉద్దేశించి ఐక్య పోరాటంతో సమస్యలు పరిష్కరించు పోవాలని తెలియజేయడం జరిగినది.కార్మిక ప్రతినిధులు హైదరాబాద్ 2 డిపో ప్రెసిడెంట్ సురపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికుల హక్కుల పోరాట పట్టినను సంఘటితంగా గుర్తు చేసే రోజే మేడే అన్నారు. అస్లాం, బాలరాజ్ కంట్రోలర్, అధిక సంఖ్యలో కార్మికులు హాజరై జయప్రదం చేసినారు.



## ప్రధాని మోదీ ఇచ్చిన మేడే గిఫ్ట్ ఇదే: కేటీఆర్

ఎన్నికలు పూర్తికాగానే పెట్రోల్, గ్యాస్ సిలిండర్ ధరలు పెంచడం అలవాటుగా మారిందని విమర్శ

రూపాయి పాతాళానికి పడిపోతుంటే, సిలిండర్ ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయన్న కేటీఆర్

కార్మికుల సంక్షేమం రేవంత్ రెడ్డికి పట్టడం లేదన్న కేటీఆర్

రాహుల్ గాంధీ ఆటో ఎక్కితే, ఆ డ్రైవర్ తన రెండు ఆటోలు అమ్ముకున్నాడని వ్యాఖ్య



హైదరాబాద్, మే 2:ఎన్నికలు పూర్తికాగానే పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి అలవాటుగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. 80 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా కమర్షియల్ సిలిండర్ గ్యాస్ ధరలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ మేడే కానుకగా హోటల్ కార్మికులకు ఇచ్చిన బహుమతి కమర్షియల్ గ్యాస్ ధరలు పెంచడమేనని ఎద్దేవా చేశారు. మోదీ పాలనలో రూపాయి పాతాళానికి పడిపోతుంటే, సిలిండర్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయని మండిపడ్డారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జెండాను కేటీఆర్ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్మికుల సంక్షేమం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. సిగాచీ పరిశ్రమలో కార్మికులు ప్రమాదంలో చనిపోతే వారికి ఇప్పటి వరకు పరిహారం అందలేదని అన్నారు. ఎన్నికలకు ముందు ఆయన దానవీర శూరకర్ణలా మాట్లాడారని, ఎన్నికలు అయ్యాక కుంభకర్ణుడిలా మారిపోయాడని వ్యాఖ్యానించారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేని పరిస్థితి ఉన్నప్పుడు జేమ్స్ బాండ్‌లా బాండు పేపర్లు ఎందుకు రాసిచ్చారని ప్రశ్నించారు. హామీల గురించి అడిగితే బూతులు తిడుతున్నారని ధ్వజమెత్తారు. తాను ఎన్టీఆర్, చంద్రబాబు, వైఎస్, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్ ఎలా ఎంతోమంది ముఖ్యమంత్రులను చూశానని, కానీ రేవంత్ రెడ్డి లాంటి సీఎంను చూడలేదని అన్నారు. రేవంత్ రెడ్డి ఎలాగూ మరోసారి ముఖ్యమంత్రి కాబోరని, కానీ ఉన్నన్నాళ్ళైనా నాలుగు మంచి పనులు చేస్తే బాగుంటుందని హితవు పలికారు. కార్మికులు అంటే రేవంత్ రెడ్డికి లెక్కలేదని అన్నారు.

### రాహుల్ గాంధీ అడుగు పెడితే ఉన్న ఆటోలు అమ్ముకున్నాడు

తాను కొన్ని కొన్ని నెలల క్రితం పార్టీ కార్యాలయం వద్ద కారు అందుబాటులో లేకపోవడంతో మశ్రత్ అలీ అనే వ్యక్తి ఆటోను ఎక్కానని తెలిపారు. ఆ సమయంలో ఆయనతో మాట్లాడానని, ఆయన చెప్పిన విషయాల విని ఆందోళన చెందానని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇదే మశ్రత్ అలీ ఆటోను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎక్కారని, ఆ సమయంలో అతనికి రెండు ఆటోలు ఉండేవని చెప్పారు. రాహుల్ గాంధీ ఎక్కిన తర్వాత ఆయన తన ఆటోలను అమ్మేసుకుని కిరాయి ఆటో నడుపుకుంటున్నారని వ్యాఖ్యానించారు. కొందరి అడుగు అలా ఉంటుందని రాహుల్ గాంధీని ఉద్దేశించి అన్నారు.



## సబ్‌స్టేషన్ల వద్దే సౌర విద్యుత్ కేంద్రాలు

ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక భారం పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో లోపాలను గుర్తించి వెంటనే పరిష్కరించేందుకు కృత్రిమ మేధస్సు సాంకేతికతను వినియోగించాలని సీఎం స్పష్టం చేశారు. గ్రీన్ ఎనర్జీ పాలసీ కింద దరఖాస్తు చేసిన ప్రాజెక్టులకు ఆలస్యం లేకుండా అనుమతులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. భారీ డేటా సెంటర్ల ఏర్పాటుకు అవసరమైన క్లియరెన్సులు వేగంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. సోలార్ విద్యుత్ వినియోగంపై స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అలాగే సోలార్ స్టవ్‌ల వినియోగాన్ని గ్రామీణ స్థాయికి తీసుకెళ్లేలా ప్రచారం చేయాలని చెప్పారు. రాష్ట్రంలో ప్రతిపాదించిన 18 సౌర విద్యుత్ ప్లాంట్ల నిర్మాణ పర్యవేక్షణ కోసం ప్రత్యేక నోడల్ అధికారులను నియమించాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్‌ను మినహాయించి మిగతా ఉమ్మడి తొమ్మిది జిల్లాల్లో ఈ ప్రాజెక్టులు అమలుకానున్నాయి. రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఏర్పాటుపై ఉద్యోగులు, సిబ్బందిలో ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని అధికారులకు సీఎం సూచించారు. ఉద్యోగుల ప్రయోజనాలకు భంగం కలగదనే అంశాన్ని స్పష్టంగా వివరించాలని చెప్పారు.

## కమర్షియల్ గ్యాస్ షాక్!

ఎగబాకింది. ఇప్పటికే మార్కెట్లో కొరత పేరుతో ప్రైవేట్ డీలర్లు భారీ దోపిడీకి పాల్పడుతున్నారని వ్యాపారులు ఆరోపిస్తున్నారు. అధికారిక ధర కంటే ఎక్కువకు విక్రయాలు సాగుతున్నాయని, కొన్ని ప్రాంతాల్లో ఒక్కో సిలిండర్‌ను రూ.5 వేల వరకు అమ్ముతున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయి. తనిఖీలు లేకపోవడంతో బ్లాక్‌మార్కెట్ వ్యాపారం మరింత పెరిగిందని అంటున్నారు. గ్యాస్ ధరల పెరుగుదల ప్రభావం నేరుగా హోటళ్లు, రెస్టారెంట్లు, టీ స్టాళ్లు, టిఫిన్ సెంటర్లపై పడుతోంది. ఇప్పటికే పెరిగిన కూరగాయలు, నూనె, విద్యుత్ చార్జీలతో ఇబ్బంది పడుతున్న వ్యాపారులు ఇప్పుడు గ్యాస్ భారాన్ని కూడా భరించలేని పరిస్థితి ఎదుర్కొంటున్నారు. దీంతో పలుచోట్ల మెనూలో ఐటెంలను తగ్గించడం, భోజనం, అల్పాహారం ధరలు పెంచడం ప్రారంభించారు. హైదరాబాద్‌లో విద్యార్థులు, వలస కార్మికులు ఎక్కువగా ఆధారపడే చిన్న హోటళ్లలో కూడా ధరల మార్పులు కనిపిస్తున్నాయి. సాధారణ భోజనం, టీ, టిఫిన్ ధరలు పెరగడంతో రోజువారీ ఖర్చులు మరింత భారమవుతున్నాయని వినియోగదారులు చెబుతున్నారు. గ్యాస్ ధరల పెంపు నిర్ణయం ఎన్నికలు ముగిసిన వెంటనే రావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సామాన్య ప్రజలపై భారం మోపే నిర్ణయాలను ఎన్నికల తర్వాత అమలు చేస్తున్నారంటూ ప్రతిపక్షాలు కేంద్రంపై విమర్శలు గుప్పిస్తున్నాయి. వాణిజ్య రంగం ఇప్పటికే మందగమనం, పెరిగిన నిర్వహణ వ్యయాలతో ఇబ్బందులు ఎదుర్కొంటోందని, ఇలాంటి భారీ పెంపులు చిన్న వ్యాపారాలను మరింత సంక్షోభంలోకి నెడతాయని వ్యాపార సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

# చౌకిదారు, అసిస్టెంట్ కుక్ ఉద్యోగాలకు దరఖాస్తులకు ఆహ్వానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 1

జగిత్యాల జిల్లా రాయికల్ మండల పరిధిలోని ఇటిక్యాల మోడల్ స్కూల్ బాలికల వసతి గృహంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న చౌకిదార్, అసిస్టెంట్ కుక్ పోస్టులను తాత్కాలిక పద్ధతిలో భర్తీ చేయుటకు ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి.

పోస్టుల వివరాలు: చౌకిదార్ (వాచ్ మెన్) అసిస్టెంట్ కుక్, కనీస విద్యార్హతలు: చౌకిదార్ పోస్టుకు: కనీసం 10వ తరగతి ఉత్తీర్ణత. అసిస్టెంట్ కుక్ పోస్టుకు: కనీసం 7వ తరగతి ఉత్తీర్ణత, అర్హతలు, నిబంధనలు: అభ్యర్థులు శారీరకంగా ఆరోగ్యవంతులై ఉండాలి. సంబంధిత పనిలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. దరఖాస్తు విధానం: ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను తేదీ: 05-05-2026 లోపు ఇటిక్యాల మోడల్ స్కూల్ బాలికల వసతి గృహంలో వ్యక్తిగతంగా సమర్పించాలి. జత చేయవలసిన పత్రాలు: విద్యార్హత సర్టిఫికెట్ల ప్రతులు ఆధార్ కార్డు ప్రతులు

### తాజా పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో

అనుభవ పత్రాలు (ఉంటే) ఇతర వివరాలు:ద

ఎంపిక విధానం: ఇంటర్వ్యూ/మెరిట్ ఆధారంగా ఉంటుంది. ఎంపికైన అభ్యర్థులు తాత్కాలికంగా నియమించబడతారు. వేతనం, ఇతర నిబంధనలు ప్రభుత్వ మార్గదర్శకాలకు




అనుగుణంగా ఉంటాయి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా అభ్యర్థులకు రాయికల్ మండల విద్యాధికారి తెలియజేయడమైనది.

# మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి

### సారంగాపూర్ లో ఘనంగా మేడే దినోత్సవ వేడుకలు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 1

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ సారంగాపూర్ మండల అధ్యక్షులు ఎవుసశీ కొండయ్య 140 వ కార్మికుల మేడే దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పులి మల్లేశం హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నూతనంగా నాలుగు లేబర్ కోడ్ చట్టాలను తీసుకొచ్చింది. ఈ లేబర్ కోడ్ చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలి. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు ఇచ్చిన ఎన్నికల హామీల మ్యాన్ పేస్టు తోపాటు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఇస్తామని ఇచ్చిన హామీలు ఈ మేడే దినోత్సవం సందర్భంగా కార్మికులకు గత ఐదు నెలలుగా కొన్ని గ్రామ పంచాయతీ లో ఉన్నాయి. ఇప్పటికైనా 2024 సంవత్సరశీ నవంబర్ నెలలో ఇచ్చిన గ్రీన్ ఛానల్ హామీని ఏప్రిల్ నెల వేతనం ఈ మేడే సందర్భంగా గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఇచ్చి మాటనిలబెట్టుకోవాలి ముఖ్యమంత్రి కార్మికుల మెడకు ఉరితాడులా ఉన్నా మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, జీవో నెంబర్ 51 నీ సవరించాలని, 2011 జనాభా ప్రాతిపాదికన కాకుండా ఇప్పటికే అదనంగా పనిచేస్తున్న వారి యొక్క సిబ్బంది పేర్లు ఆన్ లైన్లో నమోదు చేసి వారికి కూడా వేతనాలు ఇవ్వాలని, ( ఈ,ఎస్,ఐ, ) ( పీ,ఎఫ్,) అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న మండల నాయకులు ఉపాధ్యక్షురాలు ఉప్పులపు పోసాని, కోశాధికారి బెక్కం లక్ష్మీ రాజం, ప్రధాన కార్యదర్శి గోవర్ధన శ్రీకాంత్, చిల్ముల లచ్చన్న, చిట్యాల రాజన్న,గజ్జల గంగలచ్చన్న, నిర్మల, గంగమ్మ, పోసమ్మ, లక్ష్మీ, పోశవ్వ, రేగుంట రాజం, రేగుంట లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక ఐక్యతే శక్తి: తార్నాకలో ఘనంగా మేడే వేడుకలు







సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 1 :

మే డే సందర్భంగా తార్నాక సండే మార్కెట్ ప్రాంగణం కార్మిక నినాదాలతో మార్మోగింది. బీఆర్‌టీయూ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. యూనియన్ నాయకుడు జోగు రాకేష్ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ జింకల మల్లేష్, గుండెల్లి మధుకర్, జనగాం యాదగిరి, రాజ నరసింహ, అరుణ్, ఖజా, యాకూబ్ షరీఫ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.కార్మిక జెండాను ఎగురవేసి అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం కార్మిక ఐక్యతను ప్రతిబింబించేలా ఆటో రిక్షాలపై ప్రత్యేక పోస్టర్లను ఆవిష్కరించి అతికించారు. కార్యక్రమంలో భాగంగా బంగారి సాయి కుమార్ కార్మికులు, ఆటో డ్రైవర్లకు పండ్లు పంపిణీ చేసి తమ గౌరవాన్ని చాటుకున్నారు.ఈ వేడుకలో గాదె వెంకటస్వామి, జి కొమురయ్య, జోగు బిక్షపతి, గాద బాబు, జి కృష్ణస్వామి, ఎం శ్రీనివాస్, జి హరీష్ తదితరులు పాల్గొని కార్మికుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ---"రక్తం చిందించి, చెమటను ధారపోసి సమాజ నిర్మాణానికి వెన్నెముకలా నిలిచే కార్మిక లోకానికి వందనం. వారి అలుపెరగని కృషి దేశ ప్రగతికి మూలస్థంభం" అని అన్నారు.మేడే నినాదాలతో తార్నాక ప్రాంతం మార్మోగగా, ఎగిసిన ఎర్రజెండా కార్మిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.

# టీఆర్ఎస్ పేరుతో కొత్త రాజకీయ కదలికలు.. తెలంగాణలో సమీకరణాల మార్పు

### విశ్లేషణ: డా. జితేందర్ రావు తనుగుల (సీనియర్ పాత్రికేయుడు)



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 1 : తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంటున్న సూచనలు కనిపిస్తున్నాయి. కల్వకుంట్ల కవిత సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పేరును మళ్లీ రాజకీయ రంగంలోకి తీసుకురావాలనే ప్రయత్నాలు చర్చనీయాంశంగా మారాయి. ఇది కేవలం కొత్త పార్టీ ఏర్పాటే కాకుండా, గులాబీ రాజకీయాల్లో అంతర్గత విభేదాలకు ప్రతిబింబంగా భావిస్తున్నారు.

### సిద్ధాంతం నుంచి అసమ్మతివరకు

భారత్ రాష్ట్ర సమితిలో ఇటీవలి పరిణామాలు కార్యకర్తల్లో అసంతృప్తిని రేకెత్తించాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఉద్యమ కాలం నాటి సిద్ధాంత బలం తగ్గిందనే భావనతో పాటు, నాయకత్వం కేంద్రీకరణపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త రాజకీయ వేదిక కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### టీఆర్ఎస్ బ్రాండ్.. భావోద్వేగాల రాజకీయాలు

టీఆర్ఎస్ పేరు తెలంగాణ ఉద్యమానికి ప్రతీకగా నిలిచింది. ఆ పేరును తిరిగి వినియోగించడం ద్వారా ప్రజల్లో భావోద్వేగ అనుబంధాన్ని మళ్లీ కలిగించాలని లక్ష్యంగా పెట్టుకున్న వ్యూహంగా దీన్ని విశ్లేషిస్తున్నారు. ఇది ఒక విధంగా వారసత్వ హక్కుపై రాజకీయ పోరాటంగా మారే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.త్రిముఖ రాజకీయ వ్యూహంకొత్త సమీకరణాల నేపథ్యంలో మూడు ప్రధాన పార్టీలపై ఒకేసారి దృష్టి సారించే వ్యూహం కనిపిస్తోంది---కాంగ్రెస్ పార్టీపై పాలనాపరమైన విమర్శలు,భారత్ రాష్ట్ర సమితిపై అంతర్గత వ్యవహారాల అంశాలు,భారతీయ జనతా పార్టీపై ప్రాంతీయ స్వాభిమానం అంశాలతో రాజకీయ దాడి చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు.

### ఓటు బ్యాంక్‌పై ప్రభావం?

మహిళా ఓటర్లు, ఉద్యమ కాలం అనుబంధం ఉన్న వర్గాలు, గ్రామీణ ప్రాంతాల్లోని పాత టీఆర్ఎస్ అనుచరులు ఈ కొత్త రాజకీయ దిశకు ఆకర్షితులయ్యే అవకాశం ఉందని అంచనా. దీంతో రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ సమీకరణాల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశముంది.

### సవాళ్లు ముందున్నాయి..

అయితే కొత్త పార్టీ స్థిరపడాలంటే గ్రామ స్థాయి నుంచి

బలమైన నిర్మాణం, విశ్వసనీయత, నాయకత్వ వికాసం అవసరం. భావజాలాన్ని ఓట్లుగా మలచడం ప్రధాన సవాల్‌గా నిలుస్తుంది.మొత్తానికి, తెలంగాణ రాజకీయాల్లో ఇది కీలక మలుపు కావచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామాలు నిజంగా ప్రత్యామ్నాయ రాజకీయానికి దారితీస్తాయా? లేక కుటుంబ రాజకీయాల్లో మరో అధ్యాయంగా మిగిలిపోతాయా? అన్నది కాలమే నిర్ణయించాల్సి ఉంది.

# ఐఎన్ టియుసి జండా ఆవిష్కరించిన్న ..నడికుడ శివ

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :మే 01:-

మహేశ్వరం నియోజకవర్గంలో మేడే సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం ఐ ఎన్ టి యు సి కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ ఆధ్వర్యంలో ఐ ఎన్ టి యు సి జండా ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమం లో జనరల్ సెక్రెటరీ అజయ్, డివిజన్ ప్రెసిడెంట్ కప్పల రాజు ,కందుకూరు మండల ప్రెసిడెంట్ గాద కుమార్, డివిజన్ జనరల్ సెక్రెటరీ వీరే,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్,మహేశ్వరం మండలం ఎన్ ఎస్ యు ఐ నాయకులు కొండూరు గణేష్,నాగిరెడ్డిపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నడికుడ కార్తీక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విక్రమ్, మరియు కార్మికులు తదితరులు పాల్గొన్నారు





## ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 1

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 10వ తరగతి తుది ఫలితాల్లో మండల స్థాయి ర్యాంకులు సాధించిన న్యాతగిరి సంజన సాధించిన మార్కులు 568, అయేషా మహవీన్ సాధించిన మార్కులు 568 అలాగే మామిడిపల్లి సరస్వతి సాధించిన మార్కులు 566 లను ఈ రోజు జిల్లా విద్యాధికారి శ్రీ కే. రాము అభినందించి సన్మానించారు. ఈ ఫలితాల సాధనకు కృషిచేసిన ఉపాధ్యాయులను అభినందించారు. డి ఈ ఓ మాట్లాడుతూ ఈ ఫలితాలను ఆధారంగా చేసుకొని అధికంగా నూతన అడ్మిషన్లు పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యూ.వి.రమణీ, సీనియర్ ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, ఉపాధ్యాయులు సంజయ్ కుమార్, వేణుగోపాల్ సురేష్, వంశీధర్ రావు పాల్గొన్నారు.

## 40వ కొండగట్టు గిరిప్రదక్షిణలో వేలాది భక్తులు...

### రామరాజ్య స్థాపన, ధర్మ పరిక్షణకే హిందువుల గిరిప్రదక్షిణ...

### శ్రీ శ్రీ శ్రీ సురేష్ ఆత్మారాం మహారాజ్ జీ...



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 1

జగిత్యాల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ కొండగట్టులో ప్రతీ పౌర్ణమి రోజున నిర్వహించే 40,వ గిరిప్రదక్షిణ కార్యక్రమం శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతీ పౌర్ణమి రోజున గిరిప్రదక్షిణ చేయాలనే సంకల్పంతో 2023 ఫిబ్రవరి 5న మాఘ పౌర్ణమి రోజున ప్రారంభమైన ఈ ఆధ్యాత్మిక గిరిప్రదక్షిణ పాదయాత్ర నిరాటకంగా కొనసాగుతోంది. శుక్రవారం సందర్భంగా నిర్వహించిన 40, వ గిరిప్రదక్షిణను శ్రీశ్రీశ్రీ సురేష్ ఆత్మరామ్ మహారాజ్ గారు ఉదయం 5.30 గంటలకు ప్రారంబించారు. ఈ సందర్బంగా మహారాజ్ మాట్లాడుతూ ఉదయం నాలుగు గంటలకే భక్తులు గిరిప్రదక్షిణ చేస్తున్నారని, హిందువులు వారి జాగ్రత్త భవిష్యత్తు తరాల రక్షణ, ధర్మపరిరక్షణ కోసమే కలిసి ఒకటిగా నడుస్తున్నారని, దీనితో సనాతన ధర్మానికి, దేశానికి, భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుందని, హిందువుల కులాలకు, రాజకీయాలకు ఆతీతంగా ఐక్యత తో ధర్మ పరిరక్షణలో భాగస్వాములు కావాలని అన్నారు. అనంతశక్తిశాలి అయిన శ్రీఆంజనేయ స్వామి కృప భక్తులపై ఎల్లప్పుడూ ఉండి, వారిలో ఆవహించి దేశరక్షణతో పాటు సనాతన ధర్మ పరిరక్షణ గావించాలని కోరారు. ఈ కార్యక్రమం లో వేలాది మంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## వైశాఖ మాసం పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక కుంకుమ పూజలు.

### అమ్మ వారికి ముడుపు సమర్పణ

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి మే 1

జగిత్యాల పట్టణశీ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో తేదీ: 01.05.2026, వైశాఖ మాసం, శుక్ల పక్షం, శుక్రవారం పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, అమ్మ వారి ప్రసాదం తాంబూలం ఆలయ పూజారి ఆశీర్వచనములతో బహుకరించడం జరిగినది. తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు. కూర్మ జయంతి సందర్భంగా స్వామి వారికి భక్తుల స్వహస్తాలతో పంచామృతాభిషేకం జరిగినది. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి భారతాల రాజసాగర్, మహిళా సభ్యులు భారతాల గీత, సింధూజ, సునీత, స్మితా రాణి, నీరజ, శ్రీనిజ, అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయానికి

## జాతీయ అగ్రస్థానం -- తెలంగాణకు గర్వకారణం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 1: తెలంగాణలో తొలి మహిళా విశ్వవిద్యాలయంగా ఏర్పడిన వీరనారి చాకలి ఐలమ్మ ఉమెన్స్ యూనివర్సిటీ దేశవ్యాప్తంగా విశిష్ట గుర్తింపు సాధించింది. ఎడ్యుకేషన్ వరల్డ్ ఇండియా ఉన్నత విద్యా ర్యాంకింగ్స్ 2026-27లో మహిళా విశ్వవిద్యాలయాల విభాగంలో ప్రథమ స్థానం దక్కించుకోవడం రాష్ట్రానికి గర్వకారణమని తెలుగు వికాస వేదిక సభ్యులు పేర్కొన్నారు. బోధన, పరిశోధన, ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాలు, అధ్యాపక నైపుణ్యం, విద్యార్థుల అభివృద్ధి వంటి విభిన్న ప్రమాణాల్లో విశ్వవిద్యాలయం అగ్రస్థానం సాధించిందని వారు తెలిపారు. ఈ విజయంతో తెలంగాణ మహిళా ఉన్నత విద్యా రంగం కొత్త మైలురాయిని అందుకుందని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ సూర్యా ధనంజయ్, రిజిస్ట్రార్ విజయలక్ష్మి ని తెలుగు భాష వికాస వేదిక సభ్యులు డాక్టర్ భూక్యా రాజారాం నాయక్, డాక్టర్ యడవల్లి సైదులు కలిసి అభినందించారు. ప్రభుత్వం విశ్వవిద్యాలయాల అభివృద్ధికి అందిస్తున్న సహకారం ఫలితంగానే ఈ ఘనత సాధ్యమైందని, అలాగే విశ్వవిద్యాలయ సిబ్బంది, ఉద్యోగులు, విద్యార్థినుల కృషి ఈ విజయానికి కారణమని వారు కొనియాడారు. ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్ తరాల విద్యార్థినులకు మరింత ఉన్నత స్థాయి విద్యను అందించాలని ఆకాంక్షించారు. చాకలి ఐలమ్మ వీరోచిత పోరాట స్ఫూర్తికి ఈ విజయమే నిదర్శనమని పేర్కొన్నారు.



## గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో వారి సేవలు వెలకట్టలేనిది- డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

### పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామపంచాయతీలో మే డే వేడుకలను పురస్కరించుకొని పారిశుధ్య కార్మికులను సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో వారి సేవలను వెలకట్టి లేనిదని కొనియాడారు కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ చేసి మిఠాయిలు తినిపించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం ఆధ్వర్యంలో మేడే కార్మిక దినోత్సవం వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 01

చౌటుప్పల్ మండల కేంద్ర లోని భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం ఆధ్వర్యంలో మే డే కార్మిక దినోత్సవం పురస్కరించుకొని కార్మిక సంఘ నాయకులు జూవ్వి శివకుమార్ కార్మిక జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,పాల్గొని మాట్లాడుతూ కార్మికులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోగలరన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మండల నాయకులు సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్.బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి. సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు సుర్వి మల్లేశంగౌడ్. బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటి ఫ్లోర్ లీడర్ కానుగు శేఖర్ గౌడ్, కౌన్సిలర్లు ఉదరి యాదయ్య,రాజారత్నం ఉప సర్పంచ్ చిన్నం బాలరాజు కురుమ,మాజీ సర్పంచ్ ఆల్మస్ పేట క్రిష్ణ, మాజీ దేవాలయ చైర్మన్ దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,మాజీ గ్రంథాలయ చైర్మన్ ఉడుగు మల్లేశం గౌడ్,నాయకులు తుర్పునూరి మల్లేష్ గౌడ్, ఎండీ అత్తార్ పాషా,ముర్షద్, తదితరులు పాల్గొన్నారు



## అల్లీపూర్ లో బాస్కెట్ బాల్ ఉచిత వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 1

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా యువజన క్రీడా శాఖ జగిత్యాల లోని ఆధ్వర్యంలో ప్రారంభమైనట్లు శిక్షణ నిర్వాహకులు ఫిజికల్ డైరెక్టర్ పడాల కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ శిక్షణా శిబిరం ఈ నెల 1వ తేదీ నుండి 31 వరకు జరుగుతుందనీ తెలిపారు. ఇట్టి అవకాశాన్ని గ్రామం లోని 14 సంవత్సరాల పిల్లలు సద్వినియోగశీ చేసుకోవాలని సర్పంచ్ ఎంబరీ గౌతమి వెంకటేష్ కోరారు. ఆటల ద్వారా మానసికోల్లసంతో పాటు శారీరక దృఢత్వం పెంపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పేట జిల్లా అధ్యక్షుడు విశ్వ ప్రసాద్, గ్రామ పెద్దలు వెంకటేష్, రాజగోపాల్, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, పీ.ఈ.టి., అజయ్, సి.ఆర్.సి శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి చీరలు పంచిన -ఎండి రహీం షరీఫ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం మం డలం కేంద్రంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందికి చీరలు పంపిణీ చేసి శాలువలతో ఘనంగా సన్మానించి గ్రామపంచాయతీ కార్మికులకు స్వీట్లు తినిపించి మే డే శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్

## మేడే సందర్భంగా బాలాపూర్ చౌరస్తా లో అన్నదాన కార్యక్రమం

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :మే 01:- మహేశ్వరం నియోజకవర్గం లొ మే డే సందర్బంగా ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 బాలాపూర్ చౌరస్తా లో కార్మిక కర్షక సోదరులు సంబరాలు చేసుకున్నారు కిచన్న గారి లక్ష్మి రెడ్డి ఆదేశాల మేరకు టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలోభవన నిర్మాణ కార్మికులకు అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జెరిగింది అనంతరం సామిడి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు 13సంవత్సరా లు గా బాలాపూర్ భవన కార్మిక సంగమ్ కమిటీ సభ్యులతో కలసి బాలాపూర్ చౌ రాస్తాలో అనేక కార్యక్రమా లు చేశామన్నారు కార్మికులకు అండగా ఎవరికీ ఏ కాస్తమొచ్చిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా. సేవాలాందించమన్నారు దాదాపు ప్రతి సంవత్సరం కార్మిక సోదర్లకు భోజనాలు పండ్ల పంపిణి కార్యాక్రామాలు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక కార్యక్రమాలు చేశామన్నారు అంతే కాకుండా ఎవరికీ ఏ కష్టమొచ్చిన మీకోసం నేనున్నానంటూ టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ సామిడి చరణ్ రెడ్డికోప్షన్ సభ్యులు జెటవత్ రవినాయక్, ఎస్ సి సెల్ అధ్యక్షులు మాదరి శ్రీనివాస్ ,కార్మిక సంఘమ్ నాయకులు గట్టు వీరయ్య, పన్నాల సురేష్ , కాంటెస్టెడ్ కార్పొరే టర్స్ నక్క బాల కృష్ణ., కాట్నే పద్మ ,ఎర్రవెల్లి అరుణ, లక్ష్మి చారి, టిట్ల కృష్ణ



ప్రభు అన్న గడి వేమ్లా కృష్ణ , మైత్రి ఆనంద్ జి నర్సింహా, కమిటీ సభ్యులు శీను నాయక్, సత్యం, జెగన్, స్వామి, సోమ్లా, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## మూటపెల్లి లో మే-4 న జరిగే హిందూ సమ్మేళనం కరపత్రం ఆవిష్కరణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 1 హిందూ సమ్మేళన సమితి మూటపెల్లి శాఖ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం కరపత్రం గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, మాజీ ప్రజాప్రతినిధులు, హిందూ సమ్మేళన సమితి బాధ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూటపెల్లి కమ్యూనిటీ హాల్ బట్టి ఆవరణలో మే-4 సోమవారం సాయంత్రం 06.00 గంటల నుండి రాత్రి 09.00 గంటల వరకు ఆధ్యాత్మిక మహోత్సవం కార్యక్రమం జరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇంటింటి నుండి ప్రతీ మహిళామూర్తి మంగళహారతులతో రావాలని మంగళహారతులతో వచ్చిన వారికి శ్రీగోమాతా ప్రతిమలు అందజేసి వేదపండితుల చేత గోపూజ చేయించడం జరుగుతుందని, భజన, సామూహిక శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం వుంటుందని ఈ కార్యక్రమాలలో పాల్గొనే వారి యొక్క సకల గ్రహదోషాలు, భూతప్రేత పిశాచాలు, నరదిష్ఠీ తొలగిపోయి సర్వసంకల్పాలు నెరవేరుతాయని అన్నారు. మునుగోటి సాయిసుధీర్ శర్మ చే గోపూజ, అనుగ్రహ భాషణం ఉంటుందని, మహిళా వక్త వెల్ది స్రవంతి, ప్రధాన వక్త డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి జిల్లా సంఘచాలక్ ల బౌద్ధిక్ వుంటుందని అన్నారు. వచ్చే సోమవారం రోజున అందరు తమ తమ ఇండ్లలో అలుకు చల్లుకుని ఇంటిల్లిపాదు అందరు రావాలని అన్నారు.



## సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 01

చౌటుప్పల్ మండల కేంద్రంలో సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ కార్యాలయం జెండాను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు 8 గంటల పని దినం కోసం చేసిన పోరాటం చరిత్రాత్మకమని తెలిపారు.ఆ నిరసనల్లో జరిగిన కాల్పుల్లో మరణించిన కార్మికుల త్యాగాల ఫలితంగానే ఎర్రజెండా పుట్టిందని అన్నారు.మేడే స్ఫూర్తితో కార్మికుల పోరాటం మరింత బలపడిందని, 8 గంటల పని విధానాన్ని సాధించుకున్నారని అన్నారు.కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హమాలి, ఆటో,ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాలు తీసుకురావాలని, 4 లేబర్ కోడ్లను రద్దు చేసి పాత 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని కోరారు. ఆటో డ్రైవర్లకు 60 ఏళ్లు దాటిన వారికి రూ.5,000 పెన్షన్ ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, బోనస్, పెన్షన్ వంటి హక్కులను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం తంగేడుపల్లి రోడ్డులో సిపిఐ జెండాను పగిళ్ల మోహన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ ముందు ఏఐటీయూసీ జెండాను సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు పాపగల శంకరయ్య ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ సహాయ కార్యదర్శి ఉడుత రామలింగం,బద్దుల సుధాకర్,నరసింహ,దాసరి అంజయ్య,నీల బిక్షపతి, రోషణ అంజయ్య,ఎస్.ఏ. రహమాన్, దాసరి కృష్ణ,వంటల వెంకటేష్,దాసరి మనోహర్, గుండెబోయిన నరసింహ, ఉబ్బు దర్శన్, కే. సైదులు,ఇరిగి సంజీవ,బి,యాదయ్య,ఏ,బాబు, దాసరి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు..



## లేబర్ కోడ్ లను వెంటనే ఎత్తివేయాలి..

### మాజీ ఎమ్మెల్సీ,చెరుపల్లి సీతారాములు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 01

మేడే ఉత్సవాల సందర్భంగా సిపిఎం పార్టీ చౌటుప్పల మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో వాడవాడనా మేడే సందర్భంగా జండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహిస్తూ అమరజీవి కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనం లో ఎండి పాషా అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది.ఈ సభకు ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ చెరుపెల్లి సీతారాములు విచ్చేసి మాట్లాడుతూ. 8 గంటల పని విధానం కోసం నాడు రక్తం ధారపోసి వేల మంది అమర వీరుల పోరాట పని గంటల విధానం సాధించుకున్న చరిత్ర మేడే అని అన్నారు. ఈనాడు బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా పనిచేస్తున్న బిల్డింగ్ రంగా కార్మికుల సంక్షేమానికి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయడానికి సిఐటియు ఎన్నో పోరాటాలు చేసి కార్మికులకు విజయం సాధించిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు వేతన అగ్రిమెంట్లు చేసిందన్నారు. అలాగే వారికి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కలిగేలా పోరాటాలు నిర్వహించి విజయం సాధించింది అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు పోరాటం చేసి సాధించింది అని అన్నారు. ఇప్పుడు దేశవ్యాప్తంగా వివిధ రంగాలలో పనిచేస్తున్న అమాలి కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పోరాటాలు సీఐటీయూగా నిర్వహిస్తుందని అన్నారు. మే డే స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలపై కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు, పోరాటాలు నిర్వహించాల్సిన సమయం విచ్చేసిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు, మే డే సందర్భంగా ప్రతి కార్మికుడు ఒక ప్రతిజ్ఞ చేయాలి,లేబర్ కోడ్ లను తిప్పికొడదాం.కార్మిక



హక్కులను కాపాడుదాం.కార్మిక వర్గ విముక్తి కోసం ఐక్యంగా ముందుకు సాగుదాం.మేడే స్ఫూర్తి మనలో చైతన్యం నింపాలని ,పోరాటమే మార్గమని, కార్మికుల ఐక్యత ఆయుధమని గుర్తు చేశారు. ఈ మేడే కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, బూరుగు కృష్ణారెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, సిపిఎం నాయకులు బత్తుల దాసు, ఆదిమూలం నందీశ్వర్, చీర్క సంజీవరెడ్డి, కలకుంట శివ, గుణముని రాములు, గోపగోని లక్ష్మణ్, బత్తుల శ్రీశైలం, దండా అరుణ్ కుమార్, బండారు నరసింహ,అవ్వారి గోవర్ధన్, బొడ్డు అంజిరెడ్డి, బొడ్డు రాజు, చింతకింది పాండు, తూర్పునూరి మల్లేశా, గుణముని ఐలయ్య, కందగట్ల ఆనంద్, దాడి సురేందర్ రెడ్డి, బావుండ్లపల్లి స్వామి, కృష్ణ, ఎండి ఖయ్యూం, సప్పిడి శ్రీనివాసరెడ్డి, గోశిక స్వామి, బత్తుల లక్ష్మయ్య, పాల్గొనడం జరిగింది

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుకు సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 1జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను గ్రామ సర్పంచ్ నల్లాల స్వామి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలూర్ పాఠశాల 100% రిజల్ట్స్ వచ్చేలా కృషి చేసిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చల్ల మహేష్, మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి, రాజానగరం సర్పంచ్ భారతపు రాజేష్, సంజీవ్, శేఖర్ లక్ష్మయ్య, ప్రధానోపాధ్యాయులు నరహరి, రమేష్ ఊధ్యాయులు పాల్గొన్నారు.

